క్లుప్తంగా

కంఠస్థ పద్యాలతో జ్ఞాపక శక్తి పెంపు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి

మోత్కూరు : కంఠస్థ పద్యాలతో జ్ఞాపక శక్తి పెరుగుతుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం జన విజ్ఞాన వేదిక, ప్రజా భారతి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని అంగడీబజార్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వేమన పద్య పఠన పోటీలను నిర్వహించారు. 30మంది విద్యార్థులు పద్య పఠనం చేసిన వారికి బహుమతులను జన విజ్ఞాన వేదిక జిల్లా సీనియర్ నాయకులు జె.సుబ్రహ్మణ్యంశర్మ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోళ్ల హన్మంతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి, పాఠశాల ఉపాధ్యాయులు కె.సౌజన్య, సి.హెచ్.జ్యోతి, లలిత పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట: పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, బోడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, వడ్డెబోయిన వెంకటేశం, విజయభాస్కర్, అయిలయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత


సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

గుండాల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19నుంచి చేపట్టనున్న సమ్మె నోటీసును పంచాయతీ కార్మికులు మంగళవారం ఎంపీడీఓ దేవేందర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు శేఖర్, పరశురాములు, నర్సింహ్మాచారి, బాలయ్య, గిరిబాబు, ఉపేందర్, ఎల్లయ్య, మల్లయ్య, వెంకటేష్, యాదయ్య పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలికిన నేతలు


స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వలిగొండ : మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేశం ఉన్నారు. స్వాగతం పలికినవారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, డాక్టర్ వల్లమాల కృష్ణ, కొమిరెల్లి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఆర్టిస్ట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల ఆర్టిస్ట్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలోజు శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులుగా పోతులూరి చారి, ప్రధాన కార్యదర్శిగా కొమిరె వెంకటేష్, సహాయకార్యదర్శిగా కుక్కల వెంకటేష్, ప్రచారకార్యదర్శిగా మందుగుల శ్రీనివాస్, సభ్యులుగా మంచాల శ్రీనివాస్, జోర్క చక్రపాణి, దోర్నాల ప్రకాష్, జిల్లా రాము, భగవంత్‌రెడ్డి, కిషోర్, వంశీరాం, నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను పలువురు సన్మానించారు.

వైద్య పరీక్షలు చేసేవారేరి?

- పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్ కొరత
- అరకొరగా అందుతున్న వైద్యసేవలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ చేసే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉంది. ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేసేవారు లేక రోగులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులతో పాటు ఒక ఆయుష్ డాక్టర్, బీబీనగర్ ఏయిమ్స్ ఆస్పత్రి నుంచి నిత్యం స్పెషలిస్టు వైద్యులతో కూడిన వైద్య బృందం వచ్చి సేవలందిస్తున్నారు. కానీ వైద్య పరీక్షలు చేసేందుకు ల్యాబ్ టెక్నిషియన్ అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు వైద్య పరీక్షలకు ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఆస్పత్రికి వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రైవేటు ల్యాబ్‌ల్లో పరీక్షలు చేయించుకునేందుకు రూ.వేలల్లో ఖర్చు అవుతుందని పలువురు వాపోతున్నారు. గర్భిణులకు నెలవారిగా చేసే పరీక్షలు కూడా చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పీహెచ్‌సీకి వచ్చిన వారు వైద్య పరీక్షల కోసం ప్రైవేటు ల్యాబ్‌కు వెళ్లి తిరిగి పీహెచ్‌సీకి..


ప్రాథమిక వైద్య కేంద్రం

ఇలా రెండు మూడుసార్లు తిరగ లేక కొంతమంది పీహెచ్‌సీకి రావడమే మానేస్తున్నారని పలువురు చెబుతున్నారు.

రాత్రయితే అందని సేవలు

పీహెచ్‌సీలో ముగ్గురు స్టాఫ్ నర్సులకు గాను ఇద్దరే అందుబాటులో ఉన్నారు. ఒక స్టాఫ్ నర్స్ పోస్ట్ ఖాళీగా ఉంది. ఇద్దరు స్టాఫ్ నర్సులే 12 గంటల చొప్పున విధులు నిర్వహిస్తుండడంతో ఇబ్బందులు తలెత్తున్నాయి. రాత్రి వేళ ఆపదలో వస్తే పీహెచ్‌సీలో వైద్యసేవలు సరిగా అందడం లేదు. రాత్రి సమయాల్లో నైట్ వాచ్‌మెన్ మినహా వైద్య సిబ్బంది ఎవరు అందుబాటులో ఉండరని పలువురు వాపోతున్నారు.

అమలు కాని కలెక్టర్ ఆదేశాలు..

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని.. పేదలకు నాణ్యమైన వైద్యం అందించి వారిలో ప్రభుత్వ వైద్యంపై ఉన్న అపోహలు తొలగించాలని కలెక్టర్ హనుమంతరావు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగానే గర్భిణులకు ఇళ్లకు వెళ్లి వారికి న్యూట్రిషన్ కిట్లు అందజేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ అవి ఇక్కడ అమలు కావడం లేదనే విమర్శలు ఉన్నాయి. అత్యధిక గిరిజన తండాలు ఉన్న మండలంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



“ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలందక ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి సమయాల్లో వస్తే నైట్ వాచ్‌మెన్ మినహా సిబ్బంది ఉండడం లేదు. రాత్రి సమయాల్లో వైద్య సిబ్బంది వివరాలను నోటీస్ బోర్డుపై ఉంచాలి. మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నాం.

-గుర్రం ప్రవీణ్ రెడ్డి, చౌదర్‌పల్లి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



“ పీహెచ్‌సీలో నెల రోజులుగా ల్యాబ్ టెక్నిషయన్, స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆస్పత్రిలో వైద్య పరీక్షలు అందుబాటులో లేకపోవడంతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– సుమలత, మండల వైద్యాధికారి, బొమ్మలరామారం

ఆలేరును అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడతా

బొమ్మలరామారం : ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడతానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ప్రజా ధనాన్ని దోచుకొని దాచుకుందన్నారు. ప్రజా పాలనలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలపై బీఆర్ఎస్ విషం చిమ్ముతుందన్నారు. అంతకు ముందు గ్రామంలో సీసీరోడ్లకు శంకు స్థాపన చేశారు. అనంతరం గ్రామానికి చెందిన కోరమైన యాదయ్య- అంజమ్మ కుటుంబ సభ్యులతో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో భోజనం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్,


సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో సహపంక్తి భోజనం చేస్తున్న బీర్ల అయిలయ్య

పడమటి పావని, నిర్మల, సునీత, మోకు మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, మల్లేష్, శ్రీరాములు నాయక్, రామిడి జంగారెడ్డి, ఆగం రెడ్డి, తిర్మల వెంకటేష్ గౌడ్,ముద్ద శ్రీకాంత్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు శిక్షణ

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని ఎస్.లింగోటంలో పలు గ్రామాలకు చెందిన గీత కార్మికులకు మంగళవారం కాటమయ్య కిట్ల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు అందజేసే కాటమయ్య కిట్లను విని యోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, ఎక్సైజ్ సీఐ బాలాజీనాయక్, వీరయ్య, అంజయ్య, పాపయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి రామారావు, అంజయ్య, మాజీ ఎంపీపీ భద్రయ్య, జంగయ్య పాల్గొన్నారు.

ఈ నెల 30వరకు దరఖాస్తు గడువు పెంపు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు పొందడానికి దరఖాస్తుల గడువును ఈ నెల 30 వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ సీహెచ్.బాలకృష్ణ మంగళవారం తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

గుండాల : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ అగ్గిరాములు అన్నారు. మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని సుద్దాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసన్న, నగేష్, మల్సూర్, అమరేందర్, బసవలింగం, రాఘవేందర్, వెంకన్న, వసుంధర, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని నూనెగూడెం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషాకిరణ్, సిఆర్‌పి లింగయ్య, ఉపాధ్యాయులు స్రవంతి, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శాంతమ్మ, పరశురాములు, రాజశేఖరరెడ్డి, మల్లారెడ్డి, శివరాణి, కృష్ణవేణి పాల్గొన్నారు.


గుండాల : సుద్దాలలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ముక్తాపూర్‌లో..

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో మంగళవారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుబాబు, మాజీ సర్పంచ్‌లు బాలచంద్రంగౌడ్, దారెడ్డి మల్లారెడ్డి, నాయకులు ఇటమోని నరేందర్, నక్కల రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, మైసగోని కృష్ణ, సంగీతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మునిపంపులలో..

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట విజయవంతం కోసం రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత, సాయిభారతి సేవాసమితి అధ్యక్షుడు మన్నె పద్మారెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, ఏపీఏఎస్ చైర్మెన్లు ధనమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాజాపేట : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ జిల్లా కో కన్వీనర్ కాయితీ బాల్ రెడ్డి, మండలం కన్వీనర్ మెండు భగవాన్ రెడ్డి, కో కన్వీనర్ ముత్యం రాజు, జిల్లా కౌన్సిల్ మెంబెర్ పుట్ట వీరయ్య, శ్రీనివాస్, శీలం పాపిరెడ్డి, బూర్గు శేకర్ రెడ్డి, ఎర్రగొకుల వినోద్, సాధనబోయిన శెంకర్, గుజ్జ రామచంద్రం పాల్గొన్నారు.


రాజాపేట : మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

ఆలేరురూరల్ : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, నాయకులు బైరి మహేందర్‌గౌడ్, భోగ శ్రీనివాస్, కామిటికారి కృష్ణ, శ్రీను, తేరాల శంకర్, రాజు, కిషన్, యాదగిరి, అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ దీటి సందీప్ సంధ్యారాణి ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్, నాయకులు సోలిపురం ఇంద్రారెడ్డి, పోతరబోయిన నర్సింహ్మ, బందారు నర్సింహ్మ, బాలనర్సయ్య, షణ్ముఖాచారి, నర్సింగ్, మహేష్‌కుమార్, ఉమేష్, లింగయ్య, కొంపెల్లి గణేష్, కనకయ్య, నరేష్, అజయ్ పాల్గొన్నారు.

పనబందలో గావ్ చలో బస్తీ చలో..

మండలం పనకబండ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు కేంద్రం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జి.మధుసూదన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేషం, నల్లపోగుల వెంకటేష్, బత్తిని సతీష్, సుజాత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి భువనగిరి సీడీపీఓ శైలజ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని మహామ్మాయికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు సమతుల్య పోషకాలు కల్గిన కూరగాయలు, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు చేయించుకోవాలని


సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ శైలజ

సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు కె. పారిజాత, శివారాణి పాల్గొన్నారు.

రజకుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

రామన్నపేట : రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రజకవృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. మంగళవారం రామన్నపేటలో జరిగిన రజక వృత్తిదారుల మండల సదస్సులో ఆయన మాట్లాడారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, బొడ్డుపల్లి లింగయ్య, ఆవనగంటి స్వామి, కొండూరు శంకర్, బొడ్డుపల్లి వెంకటేశం, పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆశయ్య

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని మొగిలిపాకగ్రామానికి చెందిన డైమాండ్ యూత్ మాజీ సభ్యుడు చలిచీమల శ్రవణ్ కుమార్ ఇటీవల మృతిచెందాడు. మంగళవారం యూత్ సభ్యుడు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 9,500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడిగే స్వామి, పబ్బు బాలకృష్ణ, ఉపేందర్,సింగం మహేష్, సతీష్, శంకర్ రెడ్డి ఉన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని వెల్వర్తికి చెందిన గుండు మల్లేశం కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యుల సహకారంతో కుట్టు మిషన్ అందజేశారు. కార్యక్రమంలో సురుగు రాజేష్, రాజీరు కృష్ణయ్య, రాజయ్య, పలుసం స్వామి పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన నూతి లింగస్వామి (38) ఇటీవల మృతి చెందారు. కొండాపురం, జామచెట్ల బావి వాట్సాప్ గ్రూపు ద్వారా సేకరించిన రూ.48,500లను మంగళవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. బుజిలాపురం చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ కోక భిక్షం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాలల్లోనే ప్రభుత్వం కొనుగోలు చేసి, మద్దతు ధరను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్యరెడ్డి, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, ఎమ్మార్వో దేశ్యానాయక్, ఏవో సుధారాణి, కాటబత్తిని ఆంజనేయులు, ఎండీ యాకుబ్, ఇంద్రసేనారెడ్డి, జహంగీర్ గౌడ్ పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


అడ్డగూడూరు : లక్ష్మీదేవికాల్వలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

రైతులు మోసపోవద్దు :ఎమ్మెల్యే

అడ్డగూడూరు : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మారం, లక్ష్మీదేవికాల్వ, మనాయికుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేశగిరి రావు, ఎంపీడీఓ శంకరయ్య, ఏఓ పాండురంగాచారి, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీఈఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ నవనీత, సీసీలు యాదయ్య, ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెడె చంద్రయ్య, డైరెక్టర్ విద్యాసాగర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య, పాశం సత్యనారాయణ, కన్నెబోయిన గంగరాజు ,రవీందర్ వావు, పూర్ణచందర్, జనార్దన్, లింగమల్లు , విఓఏ జ్యోతి మంగ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పారుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, మాజీ ఎంపీపీ బూడిద రాములు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలోని గుండ్లబాయి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, ఎస్.లింగోటం, నేలపట్ల, మందోళ్లగూడెం గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల స్థలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ చిరిక సంజీవరెడ్డి,రైతులు అంతటి వేణు,సంఘం కార్యదర్శి ఎరుకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ నెల 27న బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభ సన్నాహక సమావేశాన్ని మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడుపోచబోయిన మల్లేశం నాయకులు నీల దయాకర్, బొక్క మాధవరెడ్డి, బందెల రాములు, కమ్మంపాటి శ్రీనివాస్, పిట్ట కృష్ణారెడ్డి, బద్దుల రమేష్, రేఖ యాదయ్య, వేమవరపు సుధీర్‌బాబు, గొరిగె నర్సింహ, సాల్వేరు అశోక్, దోమల సతీష్, పున్న వెంకటేశం, కన్నెబోయిన బలరాం, కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, జాడ సంతోష్, మామిండ్ల అశోక్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పున్న వెంకటేశం, బండ శ్రీనివాస్‌రెడ్డి, కూనూరు ముత్తయ్య, పైళ్ల ప్రతాప్‌రెడ్డి, ఆవుల నరేందర్, ఎడ్ల రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


డైరీ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

'గ్రామీణ హర్తాళ్'ను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలకు నిరసనగా మే20 న నిర్వహిస్తున్న 'గ్రామీణ హర్తాళ్ ' ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు గుంటోజి శ్రీనివాస్ చారి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, కొండపురం యాదగిరి, చింతకాయల నర్సింహ, మానే సాలయ్య, కొమ్ము అంజయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, సిలువేరు ఎల్లయ్య, యాట బాలరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని కొత్త గుండ్లపల్లిలో మంగళవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల మహా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లలో భవన నిర్మాణ కార్మికులకు అవకాశం కల్పించాలని అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారుడిగా గోరేటి రాములు, గౌరవ అధ్యక్షులుగా ముక్కెర్ల కొమురయ్య, నాగపూరి శ్రీను, అధ్యక్షులుగా పబ్బాల శ్రీరాములు, ఉపాధ్యక్షులు పిట్టల నర్సింహ, వేములవాడ బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా దుద్దూరి రాజు, సహాయ కార్యదర్శిగా పబ్బాల రాజు, కొలిపాక కృష్ణ, కోశాధికారిగా పబ్బాల రమేష్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, నాయకులు బబ్బూరి శ్రీధర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

గొర్రెల కాపరి రామచంద్రు కుటుంబాన్ని ఆదుకోవాలి

వలిగొండ : మంగళవారం మండలంలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పాక రాంచంద్రును ఆదుకోవాలని కోరుతూ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. గత నెలలో రాంచంద్రుకు చెందిన 23గొర్రెలు మృతి చెందగా.. ఇటీవల పిడుగుపాటుకు గుర్రై పాడి గేదె మృతి చెందడంతో రైతు ఆర్థికంగ నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కొండే శ్రీశైలం, చేగూరి నర్సింహా, సల్ల ఐలయ్య, దయ్యాల సత్తయ్య, మంటిపెల్లి వీరయ్య, దోమల సత్తయ్య, ఎరగోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియామకం

చౌటుప్పల్ : తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పట్టణ కేంద్రానికి చెందిన సంగిశెట్టి జనార్దన్ నియమితులయ్యారు. మంగళవారం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి కిష్టాఫర్ నియామక పత్రాన్ని అందజేశారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో యాదగిరిగుట్ట మండల నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వైద్యుల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సొన్నాయిల రమేష్, ఉపాధ్యక్షుడిగా రామనర్సయ్య, నారాయణ, కార్యదర్శిగా శివశంకర్, కరుణాకర్‌ను ఎన్నుకున్నారు.

తహసీల్దార్‌కు వినతి

మోత్కూరు : కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో విద్యార్థుల దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ ఎం.ఉపేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు పబ్బు ప్రవీణ్, జిట్ట సాయికుమార్, గనగాని రాజేష్, దాసరి నరేష్, దాసరి నవీన్‌కుమార్, అన్నందాసు విద్యాసాగర్, పొన్నబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాంట్రాక్ట్ స్పోర్ట్స్ కోచ్ నియామకాలను రద్దు చేయాలి

భువనగిరిటౌన్ : కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్ట్ స్పోర్ట్ కోచ్ నియామకాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అభ్యర్థులు ఆకుల శ్రీనివాస్, మచ్చ నవీన్ కుమార్‌లు వినతి పత్రం అందజేశారు. నియామకాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

మోత్కూరు : ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని గడ్డివాము దగ్ధమైన సంఘటన మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో మంగళవారం జరిగింది. ఆరెగూడెం సమీపంలోని కొణతం బక్కారెడ్డి వ్యవసాయ బావి దగ్గర అన్నెపు మురళీ పలువురు రైతుల వద్ద గడ్డి కొనుగోలు చేసి వాము ఏర్పాటు చేశాడు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని మంటలు వ్యాపించాయి. సుమారు రూ.15 వేల విలువైన గడ్డివాము పూర్తిగా కాలిపోయిందని బాధిత రైతు అన్నెపు మురళీ తెలిపారు.

రెండు ఏసీలు బహూకరణ

భువనగిరిటౌన్ : సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు రెండు ఏసీలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కే శివరామకష్ణ, కెనరా బ్యాంకు భువనగిరి చీఫ్ మేనేజర్ మిథిన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్: భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణా అన్నారు. మంగళవారం ఆయన పలువురు సీపీఎం నాయకులతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయనవెంట పార్టీ పట్టణ కమిటీ సభ్యుడు దండుగిరి లింగం సాయి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పరిశీలన

చౌటుప్పల్ రూరల్: మండలంలోని అంకిరెడ్డిగూడెంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు వరుణ్, బి.విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.